

# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ,
జయశంకర్ భూపాలపల్లి,
వరంగల్, హన్మకొండ

మంగళవారం 26-08-2025 పేజీలు : 11


వాంకిడి, ఆగస్టు 25: పోటీ ప్రపంచం లో రాణించాలంటే విద్యార్థులు చదువుతో పాటు క్రీడలు తదితర అంశాల్లో ప్రతిభ చాటితే ఉజ్వల భవిష్యత్తు ఉంటుంది. అందుకు పాఠశాల నుంచి కళాశాల స్థాయి వరకు వ్యాయామ ఉపాధ్యాయులు, ఆధ్యాపకులు ఉంటే ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. గతంలో ఆయా పోస్టులను పూర్తిస్థాయిలో భర్తీ చేసేందుకు ప్రాధాన్యం ఇచ్చేవారు. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. వ్యాయామ ఆధ్యాపకులను భర్తీ చేయకోవడంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. గ్రామీణ ప్రాంత నిరుపేద విద్యార్థులకు చదువుతో పాటు క్రీడాస్పూర్తి ఎక్కువగా ఉంటుంది. జాతీయ స్థాయిలో రాణించే సత్తా ఉన్నా వ్యాయామ ఆధ్యాపకులు లేక విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్న పరిస్థితి నెలకొంది. తొలసారిగా ఇంటర్ బోర్డు నుంచి వ్యాయామ పరికరాల కొనుగోలుకు ప్రత్యేకంగా ఒక్కో కళాశాలకు రూ. 10 వేలు నిధులు సైతం మంజూరు చేసింది. జిల్లాలో 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలలు ఉన్నాయి. ఫీజుల భారం భరించే స్థోమత లేని పేద విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాల్లో చేరుతున్నారు. ప్రస్తుతం జూనియర్ కళాశాలల్లో ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో కలిపి 4,180 మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారు. జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో వ్యాయామ ఆధ్యాపకులు లేకపోవడంతో విద్యార్థులు క్రీడల్లో రాణించాలంటే సొంతంగా సాధన చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. జిల్లాలోని 11 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఒక్క వ్యాయామ ఆధ్యాపకుడు లేకపోవడం గమనార్హం.




# ఆడించేవారు లేక.. ఆటలు సాగక

**జూనియర్ కళాశాలల్లో వేధిస్తున్న వ్యాయామ అధ్యాపకుల కొరత - క్రీడలకు దూరమవుతున్న విద్యార్థులు**

## జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడంలో రోహిత్ సింగ్ కృషి మరువలేనిది



### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :**

తనదైన శైలిలో జిల్లాను ప్రగతిలో నడిపించినరోహిత్ సింగ్ పాత్ర ఎనలేనిదని, జిల్లాను అభివృద్ధి పథంలో నడిపించడంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ కృషి మరువలేనిదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా ప్రశంసించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశపు హాల్ లో బదిలీపై వెళుతున్న రోహిత్ సింగ్ కు ఆత్మీయ వీడ్కోలు, అదే విధంగా నూతనంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా నియమితులైన బెన్షా లోమ్ కు అభినందన సభ లను టి.ఎన్.జి.ఓ. ఉద్యోగుల ఆధ్వర్యంలో నిర్వహించారు. అదనపు కలెక్టర్ గా పనిచేసి హైదరాబాద్ లోని సివిల్ సప్లైస్ శాఖకు బదిలీ పై వెళ్తున్నందున రోహిత్ సింగ్ సేవలను కలెక్టర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. జిల్లాలో ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించడంలో రోహిత్ సింగ్ పాత్ర కీ రోల్ గా ప్రశంసించారు. ఉద్యోగులను ఒక్కతాటి పై నడిపించడంలో ఊహించిన దానికంటే ఎక్కువ సేవలు తీసుకోవడం జరిగిందని, సివిల్ సప్లైస్ శాఖను చాలంజ్ గా తీసుకొని రైతులకు, ప్రజలకు మరింత దగ్గరయ్యారన్నారు. అదే విధమైన పాలన బెన్షా లోమ్ అందించాలని ఆకాంక్షించారు. రైస్ మిల్లర్లు పాల్గొని అభివందనలు తెలుపుతూరోహిత్ సింగ్ బదిలీ ఒకవైపు బాధాకరమైన సివిల్ సప్లైస్ శాఖకు వెళ్లడం గర్వంగా ఉందన్నారు. బదిలీ పై సివిల్ సప్లైస్ అదనపు సంచాలకులుగా వెళుతున్న రోహిత్ సింగ్ మాట్లాడుతూ చైతన్య వంతమైన జనగామ జిల్లాలో పనిచేయడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. అందుకు సహకరించిన ప్రతి ఒక్కరి సహకారం మరువలేనిదన్నారు. ఈ సందర్భంగా రోహిత్ సింగ్ ను శాలువ లతో, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ గోపిరామ్, జిల్లా అధికారులు, టి.జి.ఓ, టి.ఎన్. జి.ఓ. అధ్యక్షులు, సెక్రెటరీలు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్



# అన్యాక్రాంతమైన రైతుల భూములు

## సర్వే ను అడ్డుకున్న రైతులు.



**చిట్యాల( ప్రజా జ్యోతి ) అక్టోబర్25:**
మండల కేంద్ర కైలాపూర్ శివారు సమీపంలో 190 సర్వే లో సుమారు 16 ఎకరాల 4గుంటల భూమిని దొంగ పట్టాలు చేసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పచెప్పి అక్రమంగా సర్వే చేస్తున్న క్రమంలో రైతులు అడ్డుకొని నిలదీశారు. ఈ సందర్భంగా రైతులు రామ్ రెడ్డి అనిల్ విజేందర్, ఏనుగు వజ్రమ్మ లు మాట్లాడుతూ 1963 నుండి తమ తాత ముత్తాతలు భూములు కొనుగోలు చేసి కాస్తు చేసుకుంటున్నామని తెలిపారు. తమ భూమిని నవాబుపేట గ్రామానికి చెందిన కొంతమంది పట్టాలు చేయించుకొని తమను బెదిరిస్తూ ప్రతి సంవత్సరం సర్వేలు తీసుకువస్తూ మాపై దౌర్జన్యంగా చేస్తూ తమను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అనేక సందర్భాల్లో ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఆర్డిఓకు ఇచ్చినట్లు తెలిపారు. అయినప్పటికీ తమకు ఎలాంటి న్యాయం జరగలేదని వాపోయారు. తమకు తెలుపకుండా ఇష్టారాజ్యంగా వచ్చి దౌర్జన్యంగా కొలతలు వేస్తూ తమను తమ కుటుంబ సభ్యులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. సోమవారం మాకు నోటీసులు ఇచ్చి జిల్లా డి ఏ ఓ సర్వేయర్ గణేష్ జాదవ్ ఆధ్వర్యంలో సర్వే చేపట్టారు దీనిని అడ్డుకొని తమకు న్యాయం చేయాలని జిల్లా సర్వేయర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగ జిల్లా సర్వేయర్ గణేష్ జాదవ్ మాట్లాడుతూ జిల్లా అధికారుల ఆదేశాల జారి మేరకే వచ్చి సర్వే చేస్తున్నారని తెలిపారు. గతంలో రెండుసార్లు సర్వే చేస్తే అడ్డుకున్నారని మూడోసారి సర్వే చేస్తున్న క్రమంలో అడ్డుకోవడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై మీరు జిల్లా కలెక్టర్లు సంప్రదించి మీకు ఏమైనా ఆధారాలు ఉంటే తీసుకొని మాట్లాడుకోవాల్సిందిగా అధికారి పేర్కొన్నారు. 190 సర్వే నంబరు భూమికి సంబంధించిన 20 మంది రైతులు మాట్లాడుతూ తమ తాత ముత్తాతల నుండి వచ్చిన భూమిని తమను కాదని ఎవరో దొంగ పట్టా చేసుకుంటే ఎలా కొలుస్తారని అధికారులని రైతులు ప్రశ్నించారు. మాకు కొంత సమయం ఇస్తే దీనిపై జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసి మా దగ్గర ఉన్న ఆధారాలను అందజేస్తామని రైతులు విజ్ఞప్తి చేశారు. దీంతో స్పందించిన సర్వేయర్ గణేష్ జాదవ్ కొంత సమయం ఇచ్చి మరికొద్ది రోజుల్లో అధికారుల ఆదేశాల మేరకు సర్వే చేపడతామని తెలిపారు. దీంతో శాంతించిన రైతులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు కణుకుల అంజిరెడ్డి కణుకుల లక్ష్మారెడ్డి కణుకుల రామ్ రెడ్డి కనుకుల మల్లారెడ్డి కనుకుల చంద్రారెడ్డి ఏనుగు రవీందర్ రెడ్డి ఏనుగు అనిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆరెస్ కుటుంబ సభ్యులకు ఎప్పటికి అండగా ఉంటా..!

## బీఆరెస్ జిల్లా నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరావు

**సంగెం,ఆగస్టు25(ప్రజాజ్యోతి):** మండలంలోని షాపూర్ లోహిత గ్రామాలలో ఇటీవల శస్త్ర చికిత్స చేపించుకున్న బిఆర్ఎస్ నాయకులు పూజారి శ్రీనివాస్,తాటి చెట్టు మీద నుండి పడి గాయపడి కోలుకుంటున్న ముంజల శ్రీను,కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న యూత్ అధ్యక్షులు సింగరపు రమేష్ లను సోమవారం రోజున బీఆరెస్ జిల్లా నాయకుడు నిమ్మగడ్డ పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని అధైర్య పడొద్దు అండగా ఉంటానని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గూడ సుదర్శన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాని,కార్యదర్శి జక్కా మల్లయ్య,మాజీ వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య,సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,మండల నాయకులు దోపతి సమ్మయ్య,పూజారి గోవర్దన్,సుతారి బాలకృష్ణ,ఉండిల రాజు,తోట ప్రభాకర్ యూత్ అధ్యక్షులు పెండ్లి పురుషోత్తం రెడ్డి,కార్యదర్శి బొమ్మల శంకర్,చిర్ర రాజకుమార్,బొమ్మగాని రంజిత్ తదితరులు పాల్గొన్నారు.



# నిబంధనలు లేకుండా రైతులకు యూరియా అందించాలి

## - వెంకటాపురం బిఆర్ఎస్ పార్టీ డిమాండ్

**వెంకటాపురం,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :**
విస్తారంగా కురిసిన వర్షాల కారణంగా రైతులు వేసిన పంటలు వరదలకు కొట్టుకుపోయి కొంత తెగుళ్లతో కొంత పంటకు నష్టం జరిగిందని బిఆర్ఎస్ పార్టీ వెంకటాపురం మండల అధ్యక్షులు గంప రాంబాబు అన్నారు.పంటలను కాపాడుకోవడానికి రైతులకు యూరియా నిబంధనలు లేకుండా సరిపడ సకాలంలో అందించాలని సోమవారం పార్టీ నాయకులతో కలిసి స్థానిక అగ్రికల్చర్ ఆఫీసర్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా గంప రాంబాబు మాట్లాడుతూ..మోసపూరిత హామీలు ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను నట్టేట ముంచుతున్నదని అన్నారు.ముందుచూపు లేక యూరియా సరఫరా సక్రమంగా జరగకపోవడం వలన రైతులు రోడ్లపైకి రావలసిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.రైతులకు 250 రూపాయలకు అమ్మాల్సిన యూరియాను బ్లాక్ మార్కెట్లో 300 పైనే ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారని,స్థానికంగా ఉన్న రైతులకు యూరియా బస్తాలు దొరకక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు.మండల కేంద్రం నుండి ఇతర



రాష్ట్రాలకు,జిల్లాలకు యూరియా తరలి వెళ్లకుండా చెక్ పోస్టులు ఏర్పాటుచేసిపకడ్బందీగా తనిఖీలు చేయాలని ఉన్నతాధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి దర్రా దామోదర్,ఉపాధ్యక్షులుజాగరశివాజీయాదవ్,సీనియర్నాయకుల ంవేల్పూరిలక్ష్మీనారాయణ,ముడుంబాశ్రీనివాన్,మహిళా అధ్యక్షురాలు పెనుమత్స మాధురి,నామన సాయి,పర్షిక పగిడిద్దరాజు తదితరులు పాల్గొన్నారు.

# శాంతియుత వాతావరణం లో గణేష్ ఉత్సవాలు జరుపుకోవాలి

## -డీఎస్పి సూర్యనారాయణ

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 25 (ప్రజా జ్యోతి):**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని 5 మండలాల గణేశ్ మండలి నిర్వాహకులతో సోమవారం కాటారం డిఎస్పి సూర్యనారాయణ సమావేశం ఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు పాటించాలని ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు.పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్రప్రశాంతంగాజరుపుకోవాలనిసూచించారు.మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు. మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పోర్టల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం, పాటలు పాడడటం నిషేధమన్నారు. ఈ సమావేశంలో కాటారం సీఐ నాగార్జున రావు, మహాదేవపూర్ సీఐ బీ. వెంకటేశ్వర్ రావు, కాటారం ఎస్సైలు శ్రీనివాస్, రాజశేఖర్, మహముత్తరాం ఎస్సై మహేందర్ కుమార్, మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ పాల్గొన్నారు.



# రైతులను మోసం చేస్తున్న బ్యాంకు మేనేజర్ ను వెంటనే విధుల నుండి తొలగించాలి




**మహాముత్తారం,ఆగస్టు25. ప్రజాజ్యోతి :**
మండలంలో సకాలంలో రైతులకు రుణాలు ఇవ్వని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని రైతులు కోరుతున్నారు.వర్షాకాలం ఖరీఫ్ సీజన్ పంటకు రైతులకు రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ నుండి ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని బేఖాతరు చేస్తూ మేనేజర్ రైతులను మోసం చేస్తున్నాడు.ఒక్కొక్క రైతు నెల రోజుల నుండి బ్యాంకు చుట్టూ తిరిగినా కూడా తమకు క్రాప్ లోన్ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మహాముత్తారం మండల కేంద్రానికి చెందిన గంధం రాజేష్ అనే సదరు రైతు తమ నాన్నకు ఆరోగ్యం బాగాలేదని దయచేసి క్రాప్ లోని ఇవ్వమని నెల రోజుల నుండి తిరిగినా పట్టించుకోవడం లేదన్నాడు. ప్రతిరోజు రేపు మాపని మేనేజర్ కాలం గడుపుతున్నాడే కానీ రైతు బాధను అర్థం చేసుకుంట లేడని ఆవేదన వ్యక్తం చేశాడు. కమీషన్లకు కక్కుర్తి పడి రైతులను బ్యాంకు చుట్టూ తిప్పించుకోని డబ్బులు దండుకోవడం ఆయనకు అలవాటైపోయింది అన్నారు. మండలంలో రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్న మహాముత్తారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ ను వెంటనే విధుల నుంచి తొలగించాలని జిల్లా కలెక్టర్ ను మరియు బ్యాంకు ఉన్నతాధికారులను మండల ప్రజలు, రైతులు కోరుతున్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలి

**-గవిచర్ల గ్రామానికి చెందిన 70 మంది బీఆరెస్ నాయకులకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



**సంగెం,ఆగస్టు25(ప్రజాజ్యోతి):** కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై స్వచ్ఛంగా బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లోకి చేరుతున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.సోమవారం రోజున మండలంలోని గవిచర్ల గ్రామానికి చెందిన 70 మంది బిఆర్ఎస్ నాయకులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరగా వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ..ప్రజలతో మమేకమై,అభివృద్ధి పథంలో ముందుకు సాగిస్తున్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పట్ల విశ్వాసంతో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు జరుగుతున్నాయని అన్నారు.గ్రామీణాభివృద్ధి,సంక్షేమ పథకాల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వమే ప్రత్యామ్నాయం అని ప్రజలు గ్రహించారని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు,ప్రజల అభ్యున్నతికి తీసుకుంటున్న నిర్ణయాలు ప్రతి వర్గానికీ నచ్చుతున్నాయని తెలిపారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని కాంగ్రెస్పార్టీనాయకులకుకార్యకర్తలకుపిలుపునిచ్చారు.అలాగే,కొత్తగా చేరిన కార్యకర్తలకు స్వాగతం పలుకుతూ పాత,కొత్త లేకుండా అందరూ కలిసి కట్టుగా సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో రజక సంఘం గౌరవ అధ్యక్షులు ముప్పు సమ్మయ్య,మాజీ వార్డ్ మెంబర్స్ బర్ల సాంబయ్య,వెలిశాల రవి,ముప్పు రమేష్,రాములు,ముదిరాజ్ సంఘం నాయకులు మాజీ వార్డ్ మెంబర్రావులబిక్షపతి,కుమారస్వామి,సాయిలు,శ్రీనివాస్,తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు.ఈ కార్యక్రమంలో మండల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలకుర్తి లో ఓబిసి రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతి వేడుకలు



**పాలకుర్తి ఆగస్టు 25/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా లో( బస్టాండ్ ) సోమవారం యాదవ సంఘం అధ్యక్షులు సలేంద్ర శ్రీనివాస్ అధ్యక్షతన బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు సంగి వెంకన్న ఆధ్వర్యంలో బీహార్ మాజీ ముఖ్యమంత్రి, బీసీ కమిషన్ మాజీ చైర్మన్ బిందేశ్వర ప్రసాద్ మండల్ 107వ జయంతిని వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి పాండు కృష్ణ యాదవ్, చెలివేరి కృష్ణమూర్తి పాల్గొని మాట్లాడుతూ ఓబిసి బీసీల చైతన్య ఆదర్శ ప్రాయుడు సంఘసం స్కర్త, స్వతంత్ర సమరయోధుడు, బీపీ మండల్ ఓబీసీ బీసీ రిజర్వేషన్ల కోసం ఎన్నో పోరాటాలు చేసిన మహనీ యుడని అన్నారు. వెనుక బడిన తరగతుల కేంద్ర కమిషన్ చైర్మన్, వివరించి న,ఉత్తర బీహార్ రాష్ట్రంలో నీ సహర్స గ్రామంలో అత్యంత ధనికులైన యాదవ%జ% జమీందారు కుటుంబంలో జన్మించినాడని, భారత దేశంలోని ప్రజలలో సగభాగం ఓబిసి గా నివేదిక ప్రకారం నివేదించిన, భారత రాజకీ యాల్లో బలహీన వర్గాల కోసం తీవ్రమైన చర్చ పోరాటం చేసి ఓబీసీల, బీసీల రిజర్వేషన్ల అమలుకు 27% రిజర్వేషన్ల అమలుకు అధ్యం పోసిన మహా గొప్ప నాయకుడని తెలిపారు బీపీ మండల్ రిజర్వేషన్లలో స్థానికసంస్థలలో దొరల గడీల పరిపాలనను కూల్చి బడుగుల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓ బి సి పులి గణేష్,వర్రె వెంకన్న యాదవ్, బైకాని ఐలేష్ యాదవ్, రాపోలు సత్యనారాయణ, కమ్మగాని నాగయ్య గౌడ్, మోలుగూరి యాకయ్య గౌడ్, ఎండి సలీం. లింగయ్య యాదవ్,సలేంద్ర సంపత్ యాదవ్, పన్నీరు వెంకన్న, , బెల్లీ యుగంధర్ యాదవ్,జీడి సోమేశ్వర్, గాదెపాక నాగన్న, చిదురాల రాజశేఖర్, శ్రీకాంత్, రమాకర్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యం

**-బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి గోగుల రానా ప్రతాప్ రెడ్డి-కాంగ్రెస్.బిఆర్ఎస్. నుండి బిజెపిలో పార్టీలోకి చేరికలు**






**నల్లబెల్లి ఆగస్టు 25 (ప్రజా జ్యోతి ):** గ్రామాల అభివృద్ధి బిజెపితోనే సాధ్యమని ప్రధాని నరేంద్ర మోడీ గ్రామాల అభివృద్ధి కోసం అనేక రకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి అన్నారు సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం రంగాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రధాన కార్యదర్శి ఓరుగంటి రాజు ఆధ్వర్యంలో 18 మంది. అలాగే రేలకుంట గ్రామానికి చెందిన మాజీ వార్డ్ మెంబర్ పోరిక అనిల్ భూక్య ప్రభాకర్ . వాంకుడోత్ రాజేష్ . బొజ్జం బిక్షపతి. ఎల్లబోయిన సంతోష్ కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీ నాయకులు మండల అధ్యక్షులు తడుక వినయ్ అధ్యక్షతన వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాఎం గోగుల రాణా ప్రతాప్ రెడ్డి సమక్ష్యంలో బిజెపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రెస్ పార్టీల మోసపూరిత హామీలపై విసుగు చెంది రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీ మాత్రమే ప్రత్యాయమని గ్రహించి పెద్ద ఎత్తున పార్టీలో చేరుతున్నారన్నారు.గతంలో ప్రభుత్వలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ, ప్రస్తుతం ప్రభుత్వంలోవున్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అమలు కానీ హామీలు ఇచ్చి మోసం చేస్తున్నా రెండు పార్టీలకు రాబోయే స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నారన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధానకార్యదర్శి ఈర్ల నాగరాజు, ఉపాధ్యక్షులు గుర్రపు నరేష్,బత్తిని కుమారస్వామి గౌడ్,సింగిరెడ్డి యాదగిరి,భూక్యా మైభూ,మండల కార్యదర్శి మర్రి నాగరాజు,ఓబీసీ మోర్చా మండల నాయకులు ములుక రాజేష్,యువ మోర్చా మండల నాయకులు తిమ్మాపురం శివ, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-బీఆరెస్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వరావు గూడా సుదర్శన్ రెడ్డి**



**సంగెం,ఆగస్టు25(ప్రజాజ్యోతి):** గత అసెంబ్లీ ఎన్నికలలో అమలు కాని హామీలు ఇచ్చిన కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయడం లేదని,అధికార పార్టీ చేస్తున్న మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీఆరెస్ జిల్లా నాయకుడు నిమ్మగడ్డ వెంకటేశ్వరావు మాజీ జడ్పీటీసీ గూడ సుదర్శన్రెడ్డి అన్నారు.సోమవారంరోజునమండలంలోనితిమ్మాపురం,గాంధీనగర్,తీగరాజుపల్లి,సోమ్లా తండా,షాపూర్,కొత్తగూడెం,లోహిత,రాంచంద్రపురం గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..దేశానికి అన్నం పెట్టే రైతన్న నేడు యూరియా కోసం అష్ట కష్టాలు పడుతున్నాడని అన్నారు.రైతు కష్టాలను పట్టించుకోని ప్రభుత్వానికి వచ్చే స్థానిక ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పాలని కోరారు.6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని,కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులతోపాటు లబ్ధిదారులకు ఇస్తామన్నా తులం బంగారం ఎక్కడికి పోయిందని ప్రశ్నించారు.ఎన్నికలకు ముందు రైతు బంధు ఎకరాకు 15 వేలు ఇస్తామని చెప్పి రైతులకు ఇవ్వకుండా,ఇప్పటివరకు ప్రభుత్వం రెండు విడతలలో ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు వెంటనే రైతు ఖాతాలో జమ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి,ప్రధాన కార్యదర్శి జక్క మల్లయ్య,మాజీ ఎంపీపీ వీరాచారి,మాజీ వైస్ ఎంపీపీ బుక్క మల్లయ్య,సొసైటీ చైర్మన్ వేల్పుల కుమారస్వామి,మండల నాయకులు దోపతి సమ్మయ్య,పూజారి గోవర్దన్,సుతారి బాలకృష్ణ,ఉండిల రాజు,తోట ప్రభాకర్,యూత్ నాయకులు పెండ్లి పురుషోత్తం రెడ్డి, బొమ్మల శంకర్,చిర్ర రాజుకుమార్,బొమ్మగాని రంజిత్,ఆయా గ్రామాల మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు,గ్రామ పార్టీ అధ్యక్షులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# టిఎల్ఎం మేళాతో గుణాత్మకవిద్య సాధ్యం

**మండల విద్యాశాఖ అధికారి ఎం బుచ్చయ్య**

**తొర్రూరు, ఆగస్ట్ 25 ( ప్రజా జ్యోతి ):** టీఎల్ఎం మేళాతో గుణాత్మక విద్య సాధ్యమని ఎంఈఓ మహంకాళి బుచ్చయ్య అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని నితిన్ భవన్ లో విద్యాశాఖ ఆధ్వర్యంలో టీ ఎల్ ఎం( టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్స్ ) మేళా నిర్వహించారు. ఒకటవ తరగతి నుంచి 5వ తరగతి వరకు విద్యార్థులకు సులువుగా బోధించేందుకు ఉపాధ్యాయులు కృత్యాలను రూపొందించారు. 103 ఎగ్జిబిట్లు మేళాలో ప్రదర్శించారు. 10 ఉత్తమ బోధనోపకరణాలను జిల్లా స్థాయి టి ఎల్ ఎం మేళాకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూబోధనోపకరణాలతో విద్యార్థులకు బోధిస్తే మర్చిపోయా అవకాశం తక్కువగా ఉంటుందన్నారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థుల్లో కనీస అభ్యసన సామర్థ్యాలు పెంపొందించడంలో భాగంగా టీ ఎల్ ఎం మేళాను ప్రభుత్వం చేపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మీనారాయణ, గెజిటెడ్ హెచ్ఎంలు తుమ్మ వెంకటేశ్వర్లు, తండా ప్రభాకర్, రిసోర్స్ పర్సన్ లు దర్గా హుస్సేన్, బాలు నాయక్, యాకయ్య, ముత్తిలింగం, అశోక్ కుమార్, సంధ్య, కృష్ణ, రవీందర్, శ్రీకాంత్, ప్రవీణ్, రంజాన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**భూపాలపల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్చార్జ్ చందుపట్ల కీర్తిరెడ్డి**



**టేకుమట్ల ఆగస్టు 25 ప్రజాజ్యోతి న్యూస్ :** మండల కేంద్రంలో భారతీయ జనతాపార్టీ మండల అధ్యక్షుడు గుర్రపు నాగరాజుగౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రజా సమస్యలపై మండల కేంద్రంలో ర్యాలీగా వెళ్లి స్థానిక తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు.అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో ప్రజలకుమాయమాటలు చెప్పి గద్దె నెక్కిందని వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు.మండలంలో ఏ గ్రామం చూసినా న వు న్య లే క న వ డు ం తు ం న్నా య ం న్నా ర ం . ర ం ణ వ మా షీ జరగనిరైతులందరికీ వెంటనే రుణమాఫీ చేయాలని,రైతులకు యూరియా కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని,నూతన రేషన్ కార్డుల మంజూరులో జాప్యం జరుగుతుందని, జాప్యం వల్ల ప్రజలు ఇతర ప్రభుత్వ పథకాలు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వెంటనే అర్హులందరికీ నూతన రేషన్ కార్డులు జారీ చేయాలి.ప్రతి గ్రామంలో సైడ్ డ్రైనేజీల నిర్మాణం పారిశుధ్యం పై వెంటనే దృష్టి సారించాలి.వర్షాకాలం లో వైరల్ జ్వరాలు సోకే అవకాశం ఉన్నందున మండలంలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు తప్పకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.గర్మిళ్లపల్లి ఉన్నత పాఠశాలల్లో టాయిలెట్స్ వాడకానికి వీలుగా లేక పిల్లలు రోడ్ల పైకి వస్తున్నారని, వెంటనే ఆ పాఠశాలల్లో టాయిలెట్ల మరమ్మతులు చేసి పునరుద్ధరించాలి.మండల కేంద్రంలో పల్లె దవాఖాన ను వెంటనే ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలి.కలికొటపల్లి డబల్ బెడ్రూం ఇండ్లలో నివసిస్తున్న కుటుంబాలు మంచి నీరు,టాయిలెట్లు,సీసీ రోడ్డు డ్రైనేజీ లాంటి కనీస వసతులు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే వారి సమస్యలు పరిష్కరించాలని అన్నారు.మండల కేంద్రం నుండి అంకుషాపూర్, సుబ్బక్కపల్లి,నవాబు పేట,మొగుళ్లపల్లి మీదుగా పరకాల కి బస్సు సర్వీసు పునరుద్ధరించాలి.మండల కేంద్రంలో జూనియర్ కాలేజీ ఏర్పాటుకై చర్యలు తీసుకోవాలి.మండలంలో ఇసుక రవాణా నిరంతరంగా జరుగుతుందని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టాలి.అని కీర్తిరెడ్డి డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నిషిధర్ రెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య,లింగంపల్లి ప్రసాద్ రావు,జిల్లా ప్రధాన కార్యదర్శులు రవికిరణ్,పెంద్యాల రాజు,జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ దుగ్యాల రాంచందర్ రావు,దేశెట్టి గోపాల్, మండల ప్రధాన కార్యదర్శులు బండారి సమ్మయ్య,గాజుల అజయ్,జిల్లా కౌన్సిల్ మెంబెర్ నాంసాని రమేష్,మహిళా మోర్చా నాయకురాలు నల్ల సునీతరెడ్డి, సీనియర్ నాయకులు బట్టల మొగిలి,శ్రీపతి రవి,చాటకొల్ల తిరుపతి, గుండబోయిన తిరుపతి,కల్లాల సాయిలు,దేశిని రాజమల్లు,వర్మాని వెంకటేశ్వర్లు, మూడెత్తుల కొమురయ్య,పంజాల కుమార్,పలు గ్రామాల బూత్ అధ్యక్షులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను త్వరగా పరిష్కరించాలి

**- ములుగు జిల్లాలో ప్రజా వాణికి 51 ఫిర్యాదులు**

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతను ఇస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర అధికారులను ఆదేశించారు. సోమవారం ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరం లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 51 దరఖాస్తులు రాగా అత్యధికంగా భూమి సమస్యలు 20,గృహ నిర్మాణ శాఖ 10,పెన్షన్ 2, ఉపాధి కల్పన 2,ఇతర శాఖలకు సంబంధించినవి 17 ఫిర్యాదులు అందాయి. ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు.అర్జీలను స్వయంగా పరిశీలించిన కలెక్టర్ పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు మానవతా దృక్పథంతో పరిశీలన జరుపుతూ సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలుపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జీ,సంపత్ రావు,ఆర్డీఓ వెంకటేష్,డిఆర్డీఓ శ్రీనివాస రావు,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అయ్యంగార్ బేకరీ దారుణం

**కాలం చెల్లిన బూజుపట్టిన కేకుల విక్రయం నలుగురికి అస్వస్థత**

**తొర్రూరు, ఆగస్ట్ 25 ( ప్రజా జ్యోతి ):** తొర్రూరు పట్టణ కేంద్రంలోని బెంగళూరు అయ్యంగార్ బేకరీలో కాలం చెల్లిపోయిన బూజు పట్టిన కేకులను విక్రయించి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన సంఘటన సోమవారం కలకలం రేపింది. బేకరీలో కొనుగోలు చేసిన కేకులు తినడంతో నలుగురు వ్యక్తులు వాంతులు, విరేచనాలతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు.బేకరీలో పదార్థాల తయారీ, వాడే ముడి సరుకు, సిబ్బంది శుభ్రత వంటి కనీస జాగ్రత్తలు పాటించకపోవడమే ఈ ఘటనకు కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇలాంటి నిర్లక్ష్యం వలన ప్రజలు ఎప్పుడైనా వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై పట్టణ





ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని తాకట్టు పెట్టి లాభాల కోసం నాసిరకమైన పదార్థాలు అమ్మే బేకరీ నిర్వాహకులపై అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేస్తున్నారు. ఫుడ్ సేఫ్టీ విభాగం వెంటనే బేకరీలో తనిఖీలు చేసి, కాలంచెల్లిన పదార్థాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# గ్యారంటీలును నెరవేర్చాలి

**లిచందుపట్ల కీర్తి రెడ్డి**



**చిట్యాల( ప్రజా జ్యోతి) అక్టోబర్25:** భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని ప్రజా సమస్యలపై ప్రధాన కూడలినుండి మండల కేంద్రం నుండి ర్యాలీగా వెళ్లి స్థానిక తహశీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.అనంతరం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి చందుపట్ల కీర్తిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఉచిత హామీలతో మాయమాటలు చెప్పి గద్దె నెక్కిందని వాటన్నిటిని వెంటనే అమలు చేయాలని అన్నారు.అదే విధంగా చిట్యాల మండల కేంద్రం నుండి తరలించిన అంగన్వాడి సెంటర్ ను మళ్లీ చిట్యాల మండల కేంద్రానికి తీసుకురావాలని నాపాక ఆలయానికి అధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని వరికోల్ పల్లి కుమ్మరీ పల్లి రైతులకు చెందిన పట్టాలను వెంటనే అందించాలని మండల కేంద్రంలో మహిళల కోసం సురభి కాంప్లెక్స్ నిర్మించాలని,ఎస్బిఐ బ్యాంకు ను మండల కేంద్రానికి తీసుకురావాలనీ మండల కేంద్రానికి ఏర్పాటైన కోర్టును వెంటనే నిర్మించాలనీ,ఐటిఐ కాలేజీ ఏర్పాటు చేయాలనీప్రభుత్వ డిగ్రీ కాలేజ్ ని మంజూరు చేయాలనీప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం తో పాటు రైతులను నియమించాలని, మండలం కేంద్రంలో ఫైర్ స్టేషన్ ను ఏర్పాటు చేయాలి అన్నారు. సమస్యలపై స్పందించి సకాలంలో డిమాండ్లను నెరవేర్చాలని లేదంటే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిశిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య,బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్, లింగంపల్లి ప్రసాద్ రావు , జిల్లా ప్రధాన కార్యదర్శి రవికిరణ్ ,పెండెల రాజు ,బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గొర్రె శేషి, దేశెట్టి గోపాల్, సీనియర్ నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు మైదం శ్రీకాంత్ తీగల జగ్గయ్య చెక్క నరసయ్య సయ్యద్ గాలి ఫ్ మండల మొగిలి గజనాల రవీందర్ శ్రీ పెల్లి అనిల్ గొపగని స్వామి శ్రీహరి సంపత్ నల్ల శ్రీనివాస్ రెడ్డి కత్తుల ఐలయ్య కో సారంగపాణి చింతల రాజేందర్ అనుపమహేష్ వివేక్ తొట్ల మహేష్ చందు మార్తా అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియాపై అవగాహన లేకుండా బలవంతపు అమ్మకాలు:

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**



**నెక్కొండ ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** రైతులకు సరైన అవగాహన కల్పించకుండా నానో యూరియాను బలవంతంగా అమ్ముతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తోందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు, సోమవారం నెక్కొండ మండల కేంద్రంలో యూరియా కొరతపై జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. **యూరియా కొరతతో రైతుల ఇబ్బందులు:** ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు పరస్పరం నిందలు వేసుకుంటూ యూరియా కొరతను సృష్టించాయని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రైతులు తీవ్ర కష్టాలు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా యూరియా సమస్య వారిని వేధిస్తోందని చెప్పారు. **స్థానిక ఎమ్మెల్యేపై ఆగ్రహం:** పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, బయట మార్కెట్లో తక్కువ ధరకు లభించే నానో యూరియాను రైతులపై బలవంతంగా రుద్ది ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. ఈ సమస్యపై స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి స్పందించకపోవడం దౌర్భాగ్యమని. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి రైతుల సమస్యలపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు.**బీఆర్ఎస్ పాలనలో రైతులకు అండగా నిలిచాం:**పది సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రైతులకు సాగునీరు, ఎరువులు, రైతుబంధు అందించి అండగా నిలిచిందని, ఆనాడు యూరియా కొరత రాలేదని ఆయన గుర్తు చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించకపోతే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువతను మోసం చేసిన వ్యక్తిని పట్టుకున్న పోలీసులు

**వెంకటాపురం,ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తానని నిరుద్యోగ యువతను నమ్మించి భారీ మొత్తంలో సొమ్ములు కాజేసిన నిందితుడిని వెంకటాపురం పోలీసులు పట్టుకున్నారు.సోమవారం ఉదయం వెంకటాపురం పోలీస్ స్టేషన్ ఎస్సై కె.తిరుపతి రావు విధి నిర్వహణలో భాగంగా తన సిబ్బందితో వెంకటాపురం మండల కేంద్రంలో పెట్రోలింగ్ లో భాగంగా బస్ స్టాండ్ వద్ద ఉన్న పబ్లిక్ ని తనిఖీ చేస్తుండగా,ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనిపించడంతో అతని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అతని పేరు తేజవత్ అనీల్ నాయక్, అలియాస్ కేతన్,కవిరాజ్ నగర్,ఖమ్మం అని చెప్పడంతో ఎస్సై అతనిపై వెంకటపురం పోలీస్ స్టేషన్ లో అమాయక ప్రజలకు గవర్నమెంట్ ఉద్యోగాలు కల్పిస్తానని డబ్బులు తీసుకొని మోసం చేసిన కేసులో నిందితుడని భావించి అదుపులోకి తీసుకొని,అట్టి సమాచారాన్ని కేసు ధర్యాప్తు చేస్తున్న అధికారి వెంకటాపురం సి.ఐ ముత్యం రమేష్ కు చరవాణి ద్వారా సమాచారం అందించగా,సి.ఐ అక్కడకు చేరుకొని అతని వివరాలు అడిగి తెలుసుకొని అతను కేసు నెంబర్ 163/2025 యూ/ఎస్ 420 ఐపిసిలో నిందితుడని నిర్ధారించుకొని పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించడం జరిగింది.వెంటనే అతడిని ఏటూరు నాగారం ఏఎస్పీ కార్యాలయానికి తరలించి ఆయన కార్యాలయంలో అతని అరెస్టును చూపిస్తూ పత్రికా ప్రకటన ద్వారా వివరాలు తెలియజేశారు. పోలీసులు తెలియజేసిన వివరాలు ఇలా ఉన్నాయి..తేజవత్ అనీల్ నాయక్ అలియాస్ కేతన్ అనే వ్యక్తి తనకు సెక్రటేరియట్ లో సీనియర్ ప్రభుత్వ అధికారులతో పరిచయాలు ఉన్నాయని,రాజకీయ నాయకులతో పలుకుబడి ఉన్నదని నిరుద్యోగ యువతని లక్ష్యంగా చేసుకొని వారి అవసరాలను ఆసరాగా తీసుకొని నకిలీ ఐ.డి కార్డులు,నకిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలు చూపించి ప్రభుత్వ సెక్టార్ లలో ఉద్యోగాలు ఇప్పిస్తానని మోసం చేస్తుంటాడు.ఈ క్రమంలో 2019 లో వెంకటాపురంకు చెందిన గొంది లావణ్య అనే ఆమెకు పరిచయమై ఆమెకు(టాన్స్కో డిపార్ట్మెంట్ లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి అతను తయారు చేసుకున్న నకిలీ ఐ.డి కార్డులు,నకిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలు చూపించి ఆమెకు ఉద్యోగం ఇస్తున్నట్లు అక్కడ ఇక్కడ కారులో తిప్పి,ఆమె ద్వారా ఆమెకు సన్నిహితులైన ఇర్పా రామకృష్ణ,ఇర్పా శ్రీలేఖ,గొండి మురలి కృష్ణ,బోదేబోయిన ప్రశాంత్,జిమ్మిడి నర్సింహారావు,చెన్నూరి మహేశ్వరి,ఉమా శంకర్,చైతన్య,మన్మథ రావు,కల్యాణ్ దొర,యాలం పద్మ,సుమా,సరిత, విజయలక్ష్మి,వెంకటలక్ష్మి,పవన్,ఇమ్రాన్,అజ్మల్,మహేశ్,లక్ష్మి,ఆది లక్ష్మి,సుమలత,తాళ్ళ సునీల్,పార్వతి,మురళి అనే వ్యక్తులను కూడా తన మోసపూరిత మాటలతో నమ్మించి తన వద్ద ఉన్న నకిలీ ఐ.డి కార్డులు,నకిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలను



చూపించి అందరి వద్ద నుండి 2020-2022 లో మొత్తంగా రూ:72,లక్షల నగదు తీసుకొని మోసం చేసి తిరుగుతున్నాడు.ఇట్టి విషయమై పైవారందరూ పలుమార్లు అతడిని కలవడానికి ప్రయత్నం చేయగా అతను దొరకకుండా తప్పించుకొని తిరుగుతుడటంతో భాదితులు వెంకటాపురం పోలీస్ లను ఆశ్రయించగా సదరు వ్యక్తిపై తేది:16.08.2025 నాడు కేసు నమోదు అయినది.దర్యాప్తులో భాగంగా సదరు నిందితుడి గురించి విచారిస్తున్న క్రమంలో 25.08.2025 మరొక రెండు నకిలీ ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలను తీసుకొని అమాయక ప్రజలను మోసం చేయడానికి వచ్చి పోలీస్ లకు పట్టుబడ్డాడని తెలిపారు.ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్,ప్రింట్ మీడియా ద్వారా ఈ విధంగా యువతకు సందేశం ఇచ్చారు.నిరుద్యోగ యువత అవసరాన్ని ఆసరాగా తీసుకొని కొంతమంది వ్యక్తులు ఇలా ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని మోసం చేసే అవకాశం ఉన్నది.ముఖ్యమైన పబ్లిక్ నోటీసు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పుకునే మోసపూరిత ఏజెన్సీలు,వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని గుర్తుంచుకోండి.ప్రభుత్వ ఉద్యోగాలను అధికారిక మార్గాల(వెబ్ సైట్)ల ద్వారా ప్రకటిస్తారు.ఉద్యోగాలకు హామీలేదు,హామీ ఇచ్చిన ఉద్యోగాలను,హామీఇచ్చే ఏజెన్సీలు,లేదా వ్యక్తులపట్ల అప్రమత్తంగా ఉండండి.ఇలా మోసపూరిత మాటలు చెప్పే వ్యక్తులకు ఎవరూ డబ్బులు ఇచ్చి మోసపోకండి.ఉద్యోగ అవకాశాల కోసం అధికారిక ప్రభుత్వ వెబ్ సైట్ లపై ఆధారపడండి.ఇలా మోసం చేసే ఏజెన్సీలకు సంబంధించి మీకు ఏదైనా సమాచారం లేదా ఫిర్యాదులు ఉంటే,దయచేసి ముందుకు వచ్చి వాళ్లపై చర్య తీసుకోవడంలో మాకు సహాయం చేయండి.తెలంగాణ పోలీస్ డిపార్ట్ మెంట్ ఎల్లప్పుడు ప్రజల(శేయస్సు కొరకు పనిచేస్తుంటుంది.అదేవిధంగా ఎవరైనా వ్యక్తులు ఇలా మోసపూరిత మాటలతో అమాయక ప్రజలను మోసం చేసినట్లయితే పోలీస్ లు తీసుకొనే కఠినమైన చర్యలకు నేరుగా భాద్యులవుతారని తెలిపారు.

# మీ సేవలో ఎలక్ట్రిక్ బైక్ అమ్మకాలు

**- 'అమ్మకు వాహనం' పేరుతో అమ్మకాలు -సామాన్యుడికి అందుబాటులో బైకులు**

**- పండగ వేల ఒక్క రోజు ఆఫర్**




**వరంగల్, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** మీ సేవ కేంద్రాల్లో ఎలక్ట్రిక్ బైకులు అందుబాటులోకి వచ్చాయి. ఈ మేరకు ఏపి ఆన్లైన్, టీఎస్ ఆన్లైన్ పోర్టల్ ద్వారా అమ్మకాలు ప్రారంభించారు. కాలుష్య నివారించేందుకు, సామాన్యునికి అందుబాటులోకి తక్కువ ధరకు తీసుకు వచ్చేందుకు 'మార్ట్ కనెక్ట్' వారు నేరుగా కంపెనీ ద్వారా కొనుగోలు చేసి తక్కువ ధరకు బైకుల అమ్మకాలు చేపడుతున్నారు. ఈ మేరకు ఆదివారం ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా గల సెంటర్ల ఓనర్ల తో మీటింగ్ ఏర్పాటు చేసి కంపెనీ అమ్మకాల గురించి వివరించారు. ఈ మేరకు మంగళవారం ఒక్కరోజు 'అమ్మకు వాహనం' పేరుతో ఒక్కరోజు ఆఫర్ అందిస్తూ 34 వేలకు బైక్ అందిస్తున్నారు. పండగ వేళ అందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని మార్ట్ కనెక్ట్ ప్రతినిధులు తెలిపారు. మంగళవారం బుక్ చేసుకున్న వారికి బుధవారం రోజున బైక్ డెలివరీ ఇవ్వనున్నారు. బైకులతో పాటు మార్ట్ కనెక్ట్ ద్వారా రూరల్ పరిధిలో మీసేవ ల ద్వారా ప్రజలకు అనేక రకాలైన వస్తువులను అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు తెలిపారు.

# ఫోటోగ్రాఫర్ జిల్లా ఆర్గనైజర్ రాపోలు లక్ష్మణ్ కు ఘనంగా సన్మానం



**పాలకుర్తి ఆగస్టు 25/ ప్రజా జ్యోతి /** మండల కేంద్రానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్స్, జిల్లా అసోసియేషన్ నూతన కార్యవర్గం లో జిల్లా ఆర్గనైజర్ గా బాధ్యతలు స్వీకరించిన రాపోల్ లక్ష్మణ్ కు జిల్లా కేంద్రంలోని ఓం సాయి గార్డెన్ లో రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు యూకే ఉస్సేన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాడె రవీందర్, రాష్ట్ర కోశాధికారి భీముడి మాధవరెడ్డి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు గాదె లింగమూర్తి, ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో జనగామ జిల్లా అధ్యక్షులు కాముని రాము, పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు రాపోలు రాంబాబు, కార్యదర్శి గజ్జి రాజు, ఉపాధ్యక్షులు గుడికందుల నరేష్, కోశాధికారి చిలుముల్ల బాబు, చెన్నబోయిన అశోక్, జిల్లా మాజీ సహాయ కార్యదర్శి వర్ధమాన్ శ్రీనివాస్. మాజీ జిల్లా నాయకులు పట్టూరి శ్రీనివాస్, ఎండి పాషా, మాజీ మండల అధ్యక్షుడు జీడి సంజయ్, మండల మాజీ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రదీప్, ,మండల ఫోటోగ్రాఫర్లు పట్టూరి రాకేష్, పన్నీరు సంతోష్, ఎలిగేటి సోమన్న, వసూరి మహేష్, గుగ్గిళ్ళ సురేష్ లు బాధ్యతలు స్వీకరించిన వారికి సన్మానించారు.

# తండ్రి పాడెను మోసిన కూతుళ్లు.



**బయ్యారం,ఆగస్టు 25. ప్రజా జ్యోతిః** అసలే ఆ కుటుంబం పెద్ద దిక్కును కోల్పోయి పుట్టెడు దుఖంలో ఉంది. అనారోగ్యంతో కుటుంబ పెద్ద చనిపోవడంతో కూతుళ్ళు గుండెలు పగిలేలా రోదించారు.వివరాల్లోకి వెళితే బయ్యారం మండలం సింగారం గ్రామానికి చెందిన సాపావత్ హచ్య (85) ఆదివారం సాయంత్రం 8 గంటలకు మృతి చెందారు.మగ సంతానం లేని హచ్య కు ఆరుగురు ఆడపిల్లలు.తండ్రి చనిపోయిన బాధను గుండెల్లోని ఉబికి వస్తున్న కన్నీరును ఆపుకోవడం వారికి సాధ్యం కాలేదు.పుట్టెడు శోకంలోనే.. ఆడపిల్లలే తన తండ్రి పాడెను మోశారు.వారి కూతుళ్ళు అయినా బాలి,మాలి,సఖి,లక్ష్మి,పద్మ,అనిత లు తండ్రి పాడెను మోశారు.హచ్య మనువడు భూక్యా రవి తాత పార్ధివదేహానికి దహన సంస్కారాలు నిర్వహించారు.

# వసంతపురం చెరువులోకి చేప పిల్లలు..ఆనందం వ్యక్తం చేసిన గ్రామస్తులు..!

**సంగెం,ఆగస్టు25(ప్రజాజ్యోతి):** గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ వసంతపురంలో గ్రామస్తుల ఐక్యతతో కులాలకు మతాలకు అతీతంగా యువకులు పెద్దలు అందరూ కలిసి వసంతాపురం పెద్ద చెరువు,జెల్లకుంట,పంతుల చెరువు,లో గ్రామస్తులు ఐక్యతతో తమ వంతు వాటాగా వసూలు చేసిన డబ్బులతో చెరువులలో చేపలు కలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు కులసంఘాల పెద్దలు మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



# నల్లబెల్లి కేజీబీవీ పాఠశాలలో పర్యావరణహిత గణపతి విగ్రహాల తయారీ

**-ప్రధానోపాధ్యాయురాలు ఆవుల సునీత.**

**నల్లబెల్లి ఆగస్టు 25( ప్రజా జ్యోతి ):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో పర్యావరణహిత గణపతి విగ్రహాల తయారీ కార్యక్రమం ప్రధానోపాధ్యాయురాలు ఆవుల సునీత సమక్షంలో ఎకో క్లబ్ ఇన్చార్జి టీచర్ ఆర్ జమునా దేవి విజయవంతంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా మట్టి.గోధుమపిండి.పసుపు విత్తనాలతో సహజ రంగులను వాడి అందమైన గణేష్ విగ్రహాలను తయారు చేశారు పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ విగ్రహాలకు బదులుగా మట్టి గణేష్ లను తయారు చేయాలని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని సంకల్పం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు సునీత మాట్లాడుతూ మన సంస్కృతి




సాంప్రదాయాలను కాపాడుకుంటూనే ప్రకృతి రక్షణకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాల కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :** ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సోమవారం కొడకండ్ల మండలంలో పలువురు కార్యకర్తల కుటుంబాలలో జరిగిన కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండల మహిళా అధ్యక్షురాలు అందే శ్రీవర్ణ తాత అందె వెంకటయ్య సంవత్సరికం కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం లక్ష్మక్కపల్లి గ్రామంలో కొడకండ్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నామాల ఇదయ్య తండ్రి కొమురయ్య దశదిన కర్మలో హాజరై కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో స్థానిక నాయకులతో ముచ్చటించి పార్టీ బలోపేతం, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు, నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

# రేగొండ మండల కేంద్రంలో భాజపా శ్రేణుల ర్యాలీ

**ర్యాలీలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తి రెడ్డి**

**ప్రజా జ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్ట్ 25:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం కేంద్రంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పెద్ద బస్టాండ్ నుండి ఎమ్మార్వో కార్యాలయం వరకు బీజేపీ శ్రేణులతో కలిసి బారీ ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగపూరి రాజమౌళి గౌడ్,వెన్నంపల్లి పాపయ్య బీజేపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, పాల్గొన్నారు.అనంతరం స్థానిక ఎమ్మార్వో శ్వేత రావు కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వనికి చెప్పడంలో ఉన్న చిత్తశుద్ధి పనులు చేయడంలో లేదన్నారు.ఇప్పటివరకు ఆరు గ్యారంటీల పథకాన్ని పూర్తిగా అమలు చేయకుండా కాలక్షేపం చేస్తోందని బీజేపీ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి మండిపడ్డారు.రేగొండ మండలంలోని పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని,మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మించి ప్రయాణికుల ఇబ్బందులను తొలగించాలని,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కాంగ్రెస్ కార్యకర్తలకే కాకుండా అర్హులైన నిరుపేదలకు మంజూరు చేయాలని,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సదుపాయాలు కల్పించాలని, అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు జారీ చేయాలని,రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని,అర్హులైన రైతులకు వెంటనే



రుణమాఫీ చేసి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలన్నారు.మండలంలోని పలు గ్రామాలలో గ్రామపంచాయతీలకు కేటాయించిన ట్రాక్టర్లు రిపేర్లతో మరుగున పడ్డాయని,పారిశుధ్యం అస్తవ్యస్తంగా తయారైందని,గ్రామ పంచాయతీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో కన్వీనర్ లింగంపెల్లి ప్రసాద్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు రవి కిరణ్, పెండల రాజు,జిల్లా ఉపాధ్యక్షులు దాసరి తిరుపతి రెడ్డి,జిల్లా నాయకులు బుచ్చిరెడ్డి, లింగారెడ్డి,గోపాల్ బీజేపీ ప్రధాన కార్యదర్శి తూర్పటి మల్లేష్, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు గలీఫ్ శివకృష్ణ,నరహరి దేవేందర్, అన్ని గ్రామాల బూత్ అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యుత్ సరఫరాలో అంతరాయము

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 25:** మంగళవారం 33/11కేవీ గణపురం సబ్ స్టేషన్ లోని కొత్త ఫీడర్ బ్రేకర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. కావున గణపురం సబ్ స్టేషన్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు మంగళవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00గంటల వరకు విద్యుత్ అంతరాయంఉంటుంది, కావున వినియోగదారులు సహకరించగలరని విద్యుత్ ఏ ఈ వెంకటరమణ కోరారు.

# ప్రజా సమస్యలపై తహసీల్దార్ వినతి

**దేవరుప్పుల ఆగస్ట్ 25, (ప్రజాజ్యోతి):-** దేవరుప్పుల మండల బీజేపీ అధ్యక్షుడు బస్వ భాస్కర్ ఆధ్వర్యంలో మండల ప్రజా సమస్యలపై స్థానిక ఎమ్మార్వో ఆడెపు ఆండాలుకు సోమవారం వినతి పత్రం అందించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షుడు చింత సృజన్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన పేదవారికి మాత్రమే ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ నాయకులు వాళ్ల పార్టీ వాళ్ళ పేర్లు పెట్టుకొని లబ్ధిదారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. గ్రామ సభలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్రూం ఇండ్లు లబ్ధిదారుల ఎంపిక చేసి పంపిణీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయలు ఏర్పాటు చేయాలనీ, గ్రామాలలో తాగు నీటి సమస్య, సీసీ రోడ్ల నిర్మాణం, సింగిల్ ఫేజ్ కరెంట్ సరఫరా అలాగే ప్రతి గ్రామానికి ప్రజా రవాణా వ్యవస్థ మెరుగుపడే విధంగా చూడాలని అన్నారు. అక్రమ ఇసుక రవాణా ఆపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కౌన్సిల్ సభ్యుడు దుబ్బ రాజశేఖర్, రజోజూ నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్య, నాయకులు భాస్కర్, పెదగోని రాజు, సంగీ రాజు, తిరుపతి నాయక్, సత్తిరెడ్డి, అన్వేష్, శ్రీను నాయక్, శంకర్ నాయక్, ఉప్పల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఏర్పాటు చేసే వినాయక మండపాలకు ఉచిత విద్యుత్

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 25:** నవరాత్రి ఉత్సవాలకు ఉచిత విద్యుత్ అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన భూపాలపల్లి జిల్లా మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ అని, వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే వినాయక మండపాల వద్ద నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే వినాయక చవితి కమిటీలు తగు జాగ్రత్తలు పాటించాలని, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా వినాయక చవితి కార్యక్రమాలు నిర్వహించాలని శ్రీనివాస్ సూచించారు. విద్యుత్ తీగల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వినాయక కమిటీలు గొడవలకు తావివ్వకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజా ప్రభుత్వం వినాయక మండపాలకు ఇచ్చిన ఉచిత విద్యుత్ సరఫరాను వినియోగించుకోవాలని కోరారు. అలాగే మరొక సారి వినాయక మండపాలకు ఉచిత విద్యుత్ అందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



# నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ ను మర్యాదకపూర్వంగా కలిసిన

**మండల బి ఆర్ ఎస్ నాయకులు**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 25:** గణపురం నూతన సర్కిల్ ఏర్పడి మెదటి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు తీసుకున్న కర్ణాకర్ రావు గారిని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల నాయకులు కలిసి శుభకాంక్షలు తెలిపారు.సి ఐ ని కలిసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు మోతె కర్ణాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీ నరసింహారావు, సొసైటీ మాజీ ఛైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ లు నడిపెల్లి మధుసూదన్ రావు, తోట మానస శ్రీనివాస్, పెంచాల రవీందర్, కట్ల శంకరయ్య, మాజీ ఎంపీటీసీ మంద అశోక్ రెడ్డి, దాసరి రవి, నాయకులు గంజి జన్నయ్య, బైరగాని కుమారస్వామి, ఆరే సాంబరెడ్డి, రాందాస్ రాజు, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఉడుత సాంబయ్య, పిరాల దేవేందర్ రావు, పిన్నింటి శ్రీనివాసరావు, మామిండ్ల సాంబయ్య, చీటీ శంకర్ .అంజద్, గాజర్ల చింటూ తదితరులు ఉన్నారు.



## టీబీ వ్యాధిని పూర్తిగా నిర్మూలించవచ్చు సకాలంలో వైద్యం తీసుకోవాలి మెడికల్ ఆఫీసర్

**డాక్టర్ హరికృష్ణ**

**జనగామ (కొడకండ్ల) ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :**
టీబీ వ్యాధికి ప్రాథమిక దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నిర్మూలించవచ్చని వైద్యాధికారి డాక్టర్ హరికృష్ణ తెలిపారు. సోమవారం మండలంలోని జీబి తండాలో టీబీ వ్యాధి సోకిన వ్యక్తి మందులు తీసుకోకపోవడంతో తండాకు వెళ్లి జాగ్రత్తలు వివరించడం జరిగింది. టీబి రోగికి ప్రతినెల 1000 రూపాయలు ప్రభుత్వం నుండి ఆరు నెలల వరకు అందజేస్తున్నట్లు తెలిపారు. వ్యాధి సోకిన వారు ఆరు నెలలు తప్పనిసరిగా మందులు వాడాలని, పౌష్టికాహారం తీసుకొని, సరైన నిద్ర విశ్రాంతి తీసుకుంటే నయం అవుతుందని వివరించారు. కొన్ని వారాలుగా తగ్గని దగ్గు ఉంటే దగ్గరలోని ఆరోగ్య కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోని నిర్ధారించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

**ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 25:**
గణపురం మండల పర్యటనలో ఉన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్) ను స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎమ్మెల్యేకు వైద్యాధికారిణి డాక్టర్ అనూష స్వాగతం పలికారు. ఎమ్మెల్యే హాస్పిటల్ లోని వివిధ విభాగాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మరింత చేరువగా నాణ్యమైన సేవలు అందించడానికి ప్రభుత్వం అందించే ఆరోగ్య సేవలను, మాత, శిశు సంరక్షణ సేవలు, కుటుంబ నియంత్రణ, సాధారణ ప్రసవాల పట్ల అవగాహన పెంచుతూ, ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను పెంచాలని వైద్యాధికారిణిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఆసుపత్రికి ప్రతిరోజు రోగులు ఎంతమంది వస్తున్నారని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో పెండింగ్ లో ఉన్న పనులను వైద్యాధికారిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోగా, పెండింగ్ పనులకు సంబంధించి ఎస్టిమేట్స్ ను తయారు చేసుకుని రావాలని సంబంధిత శాఖ డీఈ ని ఎమ్మెల్యే ఫోన్లో కోరారు.

## రేగొండ మండల కుమ్మరి సంఘం అధ్యక్షులుగా దుంపేటి బిక్షపతి

**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 25:** రేగొండ మండల కేంద్రంలో సోమవారం కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు ఇంచార్జ్ ఆకారపు శంకర్ ఆధ్వర్యంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.తెలంగాణ కుమ్మరి సంఘం రేగొండ మండల అధ్యక్షులుగా దుంపేటి బిక్షపతి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా ఆకారం శంకర్ మండల కమిటీని ఏకగ్రీవంగా నియమించారు.మండల కేంద్రంలోని రావులపల్లికి చెందిన దుంపేటి బిక్షపతి మండల అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైనట్లు జిల్లా ఇన్చార్జి ఆకార శంకర్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా దుంపేటి పోషాలు, మండల ప్రధాన కార్యదర్శిగా చిగురు మామిడి మోహన్, కోశాధికారిగా ఆరుట్ల రఘు, సహాయ కార్యదర్శిగా నాంపల్లి శంకర్, కార్యదర్శిగా అన్నారపు రాజేందర్, ప్రచార కార్యదర్శిగా అన్నారపు సతీష్, సలహాదారులుగా అన్నారపు శంకరయ్య, పెద్దపెల్లి రమేష్, శనిగీరపు వెంకన్న, అన్నారపు భాస్కర్, దుంపేటి నాగరాజులను ఏకగ్రీవంగా నియమించినట్లు శంకర్ తెలిపారు.నూతన అధ్యక్షులుగా నియమితులైన దుంపేటి బిక్షపతిని జిల్లా,మండల నాయకులు శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ తనపై నమ్మకంతో మండల అధ్యక్షునిగా నియమించిన కుల సంఘం రాష్ట్ర,జిల్లా,మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.కుమ్మరి కుల సంఘం అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ కుమ్మర సంఘం నాయకులు ఇటకాల రమేష్, కూనారపు రఘు, సముద్రాల రాజు, కొండపర్తి ఇస్తారి, ఆవు నూరి రామన్న, ఓదెల చందర్ రావు తదితరులు పాల్గొన్నారు.



## గణపురం మోడల్ స్కూల్, కళాశాల, బీసీ బాలికల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన

**బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన ఎమ్మెల్యే..**





**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 25:**
గణపురం మండలంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆహారాన్ని అందించాలని, విద్యార్థుల బంగారు భవిష్యత్తు కొరకు సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాల బీసీ బాలికల వసతి గృహాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు స్థానిక కాంగ్రెస్ నేతలతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాలకు ఎమ్మెల్యే చేరుకున్నారు. అక్కడ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్లో మంచినీటి కొరకు ఒక ఆర్వో ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ కావాలని విద్యార్థులు అడగ్గా, వెంటనే సదరు గుత్తేదారుతో ఫోన్ లో మాట్లాడి వెంటనే ఏర్పాటు చేయాలని సూచించారు. అదేవిధంగా, వర్షానికి గ్రౌండ్లో నీరు నిలుస్తుందని, హాస్టల్లో ఫ్లోరింగ్ దెబ్బతిన్నదని విద్యార్థులు ఎమ్మెల్యేకు తెలిపారు. దీంతో, ఎమ్మెల్యే ఈడబ్ల్యూఐడిసి ఏఈ కి ఫోన్ చేసి అవసరమైన ఎస్టిమేషన్లను రేపటికల్లా తయారుచేసి వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. కస్తూర్బా గాంధీ ఇంటర్మీడియట్ బిల్డింగ్ శిథిలావస్థలో ఉందని, కొత్త భవనం కావాలని ఉపాధ్యాయులు ఎమ్మెల్యేను కోరారు. అనంతరం చికెన్ ఇతర సరుకులను ఆలస్యంగా సప్లై చేసిన సదరు కాంట్రాక్టర్ పై చర్యలు ఉంటాయని ఎమ్మెల్యే తెలిపారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి హాస్టల్లో సౌకర్యాలు, అల్పాహారం, భోజన సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బీసీ బాలికల వసతి గృహం వరకు ఎమ్మెల్యే నడుచుకుంటూ వెళ్లారు. అక్కడ వంటశాలలో వండుతున్న ఆహార పదార్థాలను ఎమ్మెల్యే పరిశీలించి, వంటలను రుచి చూశారు. అనంతరం అక్కడ ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఈరోజు విద్యార్థులకు వడ్డించే బగారా రైస్ లో కొన్ని పదార్థాలు కలపకపోవడంతో ఎమ్మెల్యే వార్డెన్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ సమయంలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు టెక్స్ట్ బుక్స్ మరియు ఆల్ ఇన్ వన్ పుస్తకాలు కావాలని ఎమ్మెల్యేను అడిగారు. వెంటనే సంబంధిత అధికారులకు ఆ సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో అన్ని వసతి గృహాల్లో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. అందులో భాగంగానే విద్యార్థులకు మెస్ చార్జీలతో పాటు కాస్మోటిక్ ఛార్జీలను కూడా పెంచినట్లు ఎమ్మెల్యే గుర్తుచేశారు. విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని సూచించారు.

## ఇండస్ట్రియల్ హబ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి పెట్టుబడిదారులు ముందుకురావాలి

**ఎమ్మెల్యే గండ్ర సత్తన్న**



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 25 :**
భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం మైలారం గ్రామ శివారులోని గుట్టల్లో 187 ఎకరాల్లో ఏర్పాటు చేయబోయే ఇండస్ట్రియల్ హబ్ లో పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి ఔత్సాహిక పెట్టుబడిదారులు ముందుకురావాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పిలుపునిచ్చారు. సోమవారం రెవెన్యూ, ఇండస్ట్రీయల్, పోలీస్ ఇతర శాఖల అధికారులతో కలిసి మైలారం గుట్టపై జరుగుతున్న ఇండస్ట్రియల్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే జీఎస్సార్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ మైలారం రెవెన్యూ శివారులోని 204/1 ,205/1 సర్వే నెంబర్ లలో మొత్తం 187 ఎకరాలు భూమి ఉందన్నారు. ప్రభుత్వ భూమి దుర్వినియోగం కాకుండా చూస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు, విద్యాసంస్థలకు స్థలం కేటాయించామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మంత్రులు, ఎంపీల సహకారంతో ఈ ప్రాంత అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంతాన్ని టూరిజం, ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చి దిద్దుతున్నామన్నారు. ఇండస్ట్రీస్ పార్క్ కొరకు 60 ఎకరాల్లో 197 ప్లాట్లు కేటాంచడం జరిగిందన్నారు. స్క్వేర్ ఫీట్ రూ.1600 లకు టెండర్ కూడా త్వరలోనే ఓపెన్ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారవేత్తలు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్ హబ్ కు 40 ఎకరాలు, కేంద్రీయ విద్యాలయంకు 10 ఎకరాలు, సైనిక్ స్కూల్ కు 20 ఎకరాలు, అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ కు 15 ఎకరాలు కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటికే రోడ్డు పనులకు రూ.4 కోట్లు ఖర్చు చేశారని మరో రూ.15 కోట్ల నిధులు సమకూర్చుతున్నట్లు ఎమ్మెల్యే ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు కాంగ్రెస్ నేతలు, అధికారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జిల్లా అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన బెన్షలోమ్

**జనగామ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి) :**
జిల్లా (రెవెన్యూ) అదనపు కలెక్టర్ గా సోమవారం బెన్షలోమ్ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ను



మర్యాదపూర్వకంగా కలిసి పూల బోకే ను అందజేశారు.

# మండల ఫోటోగ్రాఫర్ బండి కమలాకర్ కు సన్మానం



**ప్రజాజ్యోతి ప్రతినిధి రేగొండ ఆగస్టు 25:**
మండల ఫోటోగ్రాఫర్స్ సంఘం కోశాధికారిగా ఉన్న బండి కమలాకర్ గౌడ్ ను ఫోటో గ్రాఫర్స్ రాష్ట్ర అధ్యక్షులు హుస్సేన్, రాష్ట్ర ఫోటోగ్రాఫర్స్ కోశాధికారి భీమిడి మాధవరెడ్డి సన్మానం చేశారు.సోమవారం గణపురం మండలం చెల్పూర్లోని ఓ హాల్లో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం జరగగా ఈ క్రమంలోనే రేగొండ మండల ఫోటో గ్రాఫర్స్ కోశాధికారిగా పని చేస్తున్న బండి కమలాకర్ గౌడ్ కమిటీ కృషికి చేసిన సేవలను గుర్తించి రాష్ట్ర కమిటీ కమలాకర్ ను శాలువాతో సన్మానించి పురస్కారం అందజేసింది.ఈ కార్యక్రమంలో రేగొండ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షులు జంబుల రఘుపతి, జిల్లా కోశాధికారి ఎల్దండి రాకేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు జోరు సుదర్శన్, మోరె మొగిలి, ప్రధాన కార్యదర్శి గుగులోతు రాజేందర్ నాయక్, ఉపాధ్యక్షులు సింగరి సతీష్, కుటుంబ భరోసా అధ్యక్షులు మల్లెబోయిన స్వామి, మండల ఫోటోగ్రాఫర్స్ చుక్క ప్రశాంత్, పల్లెబోయిన వెంకటేష్, సామల సురేందర్, మైస బదుషా, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రదీప్ రావు ని కలిసిన 42వ డివిజన్ బిజెపి నాయకులు

**వరంగల్ సిటీ, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**వరంగల్ అర్బన్ కో ఆపరేటివ్ బ్యాంకు కు ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్యానెల్ అత్యధిక మెజారిటీతో గెలుపొందింది. దీంతో వరుసగా 6వ సారి బ్యాంకు చైర్మన్ గా ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సోమవారం ఖిలా వరంగల్ బిజెపి మండల అధ్యక్షుడు తాళ్లపల్లి అర్జున్, డివిజన్ ముఖ్య నాయకుడు బక్కి రంజిత్ ల ఆధ్వర్యంలో 42వ డివిజన్ కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రదీప్ రాను మర్యాదపూర్వకంగా కలిసి శు భాకాంక్షలు తెలిపి పూల బొకే అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఖిలా వరంగల్ మండల పార్టీ అధ్యక్షులు తాళ్లపెల్లి అర్జున్, బీజేపీ జిల్లా నాయకులు బక్కి రంజిత్, జిల్లా విశ్వకర్మ సెల్ ప్రెసిడెంట్ శ్రీరామోజు మోహన చారి, అరె కార్తీక్, దారబోయిన అనిల్, కృతం రంజిత్, తంగెళ్ళపెల్లి శివ, గాదె రాకేష్, బౌరిశెట్టి రాజేష్, ఆకుతోట అజయ్, ఆవునూరి రంజిత్, సాయి శివ తదితరులు పాల్గొన్నారు.



## డీఈఓను కలిసిన టిపిటీఫ్ నాయకులు

**వరంగల్ సిటీ, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**వరంగల్ జిల్లా విద్యా శాఖాధికారి గా నూతనంగా పదవీ భాధ్యతలు చేపట్టిన రంగయ్య నాయుడు ను టిపిటిఎఫ్ జిల్లా కమిటీ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా టిపీటీఎఫ్ జిల్లా శాఖ అధ్యక్షులు ఊటుకూరి అశోక్ మాట్లాడుతూ జిల్లాలో నెలకొన్న విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం లోని ఎయిడెడ్ సెక్షన్ చూసే జూనియర్ అసిస్టెంట్ ను వెంటనే మార్చాలని కోరనైనది. అలాగే కార్యాలయం మొత్తాన్ని ప్రక్షాళన చేయాలని కోరారు. అనంతరం డీఈఓకి ఉపాధ్యాయ దర్శిని పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ రాష్ట్ర ఉపాధ్యక్షులు కడారి భోగేశ్వర్, పూర్వ ఉపాధ్యాయ దర్శిని సంపాదకులు బైరి స్వామి, వి అజయ్ బాబు, జిల్లా బాధ్యులు జె స్వామి, బి పూర్ణచందర్, బి ప్రసాద్, మండల బాధ్యులు జీ రాజేష్, కే ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



# యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి

**నల్లబెల్లి ఆగస్టు 25( ప్రజా జ్యోతి ):**
రైతుల పంటలకు సరైన సమయం కావలసిన యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు బానోతు సారంగపాణి అన్నారు సోమవారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా యూరియా కొరత పైన నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ బానోతు సారంగపాణి మాట్లాడుతూ రైతులకు సరైన సమయంలో పంటలకు కావలసిన యూరియాను సప్లై చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది రెండు ప్రభుత్వాలు, పార్టీలు ఒకరిపై ఒకరు నెపం వేసుకొని తప్పించుకు తిరుగుతున్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రైతులు తీవ్రమైన కష్టాలను ఎదుర్కొంటున్నారు నల్లబెల్లి మండలంలో రైతులు యూరియ కోసం అనేక ఇబ్బందులు పడుతుంటే కనీసం ఈ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదు బయట మార్కెట్లో నానో యూరియా తక్కువ ధరకు లభించినప్పటికీ రైతులకు అధిక ధరకు నానో యూరియాను బలవంతంగా అమ్ముతు రైతులను ఆర్థికంగా దోపిడీ చేస్తున్నారు మండలం లో ప్రతిచోట వేలమంది రైతులు యూరియా కోసం ఆందోళన చేస్తుంటే అధికారులు పట్టించుకోకపోవడం దురదృష్టకరం మేడే పల్లి పాక్స్ సెంటర్లో యూరియా కోసం క్యూ లైన్ లో నిలబడ్డ రైతు నునావత్ కిషన్ గాయపడి హాస్పటల్లో అడ్మిట్ అయినా పట్టించుకోని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులు కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 10 సంవత్సరాలు రైతులను కంటికి రెప్పలా కాపాడుకున్నారు ఏనాడు కూడా యూరియా కొరత అనే సమస్య ఉత్పన్నం కాలేదు మండలంలోని రైతులకు రెండు పంటలకు సరిపడా సాగునీరు అందించి ఎరువులు అందించి పెట్టుబడి సాయం కింద రైతుబంధు అందించి రైతును అందుకున్నది కేసీఆర్ ప్రభుత్వం, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి కావాలనే ఉద్దేశంతో



మండలంలో ఉన్న వ్యవసాయ అధికారులు యూరియాను కాంగ్రెస్ పార్టీ నాయకులకు ఇస్తూ సామాన్య రైతులను ఇబ్బంది పడుతున్నారు రైతులు 10 ఏండ్ల తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పరిస్థితి కంటే ఇంకా ఘోరమైన పరిస్థితికి రైతులు వచ్చారు రైతుల యొక్క యూరియా సమస్యను తీర్చకపోతే మండలంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతారన్నారు.

**మండల అధికారుల హామీతో రాస్తారోకో ను విరమించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు:**బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్యకర్తలు రైతులు మండల కేంద్రంలో నిర్వహించిన ర్యాలీ రాస్తారోకో సందర్భంగా పలు వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయి ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడింది వెంటనే అక్కడికి చేరుకున్న మండల తహసిల్దార్ ముప్పు కృష్ణ. మండల వ్యవసాయ అధికారి రజిత బన్న. ఇన్చార్జి ఎస్సై అరుణ్ లు రైతులకు సకాలంలో యూరియా అందే విధంగా చర్యలు చేపడుతామణి ఇచ్చిన హామీతో రాస్తారోకోను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పాక్స్ ఛైర్మెన్ చెట్టుపల్లి మురళీధర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పాలెపు రాజేశ్వరరావు, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటిలింగా చారి, క్లస్టర్ ఇంచార్జి లు ఇంగ్లీ శివాజీ, మామిళ్ళ మోహన్ రెడ్డి, మండల పార్టీ నాయకులు మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుబంధ సంఘాల నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ హితం కోసం మట్టి గణపతులనే పూజించండి

### - 42వ డివిజన్లో మట్టి గణపతి ప్రతిమలను పంపిణీ చేసిన కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్



**వరంగల్ సిటీ, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):**
పర్యావరణాన్ని కాపాడడానికి మట్టి గణపతులను పూజించాలని 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ అన్నారు. సోమవారం డివిజన్ లోని రంగశాయిపేట మహిళా స్వశక్తి భవన్ లో రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ మురళీధర్ మరియు నగర మేయర్ గుండు సుధారాణి లు అందించిన 1300ల మట్టి వినాయక విగ్రహాలను స్థానిక డివిజన్ నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలన్న ఉద్దేశంతో 42 వడివిజన్ కు 13 వందల మట్టి వినాయక విగ్రహాలను అందించినందుకు మంత్రి కొండా సురేఖ, మేయర్ గుండు సుధారాణి లకు ధన్యవాదాలు తెలియజేస్తు, ప్రజలందరికీ కూడా రాబోయే వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఉదయం వరకు మట్టి వినాయక విగ్రహాలు స్వశక్తి భవన్లో అందుబాటులో ఉంటాయని మట్టి గణపతులు కావలసిన ప్రజలందరూ వచ్చి ఉచితంగా తీసుకువెళ్లొచ్చని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేడల పద్మా జనార్ధన్, మహిళా నాయకురాలు మంతెన సునీత, డివిజన్ అధ్యక్షులు ఏలుగు సాంబేశం, నాయకులు బొలుగుడ్డు అనిల్, కర్ర కుమార్, సయ్యద్ బషీర్, కంచ మల్లయ్య, వనం వేణు, ఆవునూరి కుమార్(గడ్డం), పాలకుర్తి సుమన్, సోమ అనిల్, ఉప్పునూతల శివ, జింక కుమార్, మునుకుంట్ల విజయ, కానుగంటి పద్మావతి, చిట్ల హేమలత, బక్కి కల్పన, మునుకుంట్ల అరుణ, అదుప లలిత, మెప్మా సిఓ ప్రవీణ్, ఆర్పీలు మాడిశెట్టి కవిత, ఏలుగు రమ, బక్కి రమాదేవి, చిమ్మని భార్గవి, కైరంకొండ మహేశ్వరి, ఓబీలు శంకేషి రాధిక, అడుప కవిత, మున్సిపల్ జవాన్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాస పథకం ఎక్కడ

**- తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మకంటి రమేష్ వర్మ**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** రాజీవ్ యువ వికాస పథకం ఎక్కడ అని తెలంగాణ ప్రజాసేన వ్యవస్థాపక అధ్యక్షుడు బొమ్మకంటి రమేష్ వర్మ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బొమ్మకంటి రమేష్ వర్మ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ప్రభుత్వం అమలుచేయడంలో జాప్యం జరిగిందని బొమ్మకంటి రమేష్ వర్మ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులు ఈ పథకంపై బోలెడు ఆశలతో ఉండి పథకం అమలుకాకపోవడం వల్ల పట్టణ ప్రాంతాలకు వలస వెళ్లి అనేక ప్రైవేటు కంపెనీలలో పనిచేస్తూ శ్రమ దోపిడికి గురవుతూ పని తక్కువ వేతనంతోటి పూట గడుపుకుంటూ వారి వారి కుటుంబాలను పోషిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న నిరుద్యోగ యువతీ యువకులకు పథకాన్ని అమలుచేసి ఆర్థిక చేయూత అందించడం వల్ల స్వతహాగా ఆర్థికంగా బల పడే అవకాశాలు ఉంటాయని, తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం పథకం అమలు చేసేందుకు రాష్ట్ర జిల్లా ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేయాలని, చేయనియెడల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముట్టడిస్తామని రమేష్ వర్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# పేదరికం పోవాలంటే ఉన్నత చదువులును అభ్యసించాలి

**- కుమ్మజెల్ల రాంబాబు**



**పర్వతగిరి, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** వరకట్న నిర్మూలనే తన లక్ష్యంగా, సమాజ శ్రేయస్సు కొరకై పాటు పడుతున్న సామాజిక కార్యకర్త కుమ్మజెల్ల రాంబాబు తన స్వగ్రామం పర్వతగిరి మండలం జమాల్ పురం సోమారం లో, ఒక నిరుపేద విద్యార్థి జిల్లా రాంచరణ్ తండ్రిని కోల్పోయి, చదువు మానెయ్య వలసిన పరిస్థితిని, తన బాబాయ్ జిల్లా పేదరికం పోవాలంటే విద్యను అభ్యసించాలి అనిల్ కుమ్మజెల్ల రాంబాబు కి వివరించగా, వెంటనే స్పందించిన ఆయన ఒకరిద్దరు స్థానిక నాయకులు, ఉద్యోగుల దృష్టికి తీసుకొని వెళ్లినా ప్రయోజనం లేకపోవడంతో, ఆ విద్యార్థి చదువు మధ్యలోనే ఆగిపోయి తన భవిష్యత్ కోల్పోతాడు అని, కొంత ఫీజు స్వయంగా తనే చెల్లించగా, కల్లెడఆర్. డీ. ఎఫ్. వారు మిగిలిన ఫీజును భరించారు. తన కొడుకు చదువు మధ్యలోనే ఆగిపోకుండా సహాయం అందించిన సామాజిక కార్యకర్త కుమ్మజెల్ల రాంబాబు కి, మరియు ఆర్. డీ. ఎఫ్. స్కూల్ కల్లెడ యాజమాన్యానికి విద్యార్థి తల్లి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, విద్యార్థి తల్లి, జిల్లా అనిల్, జిల్లా బాబు, జిల్లా రవి, జిల్లా అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సామాజిక వామపక్ష శక్తులతో కలిసి పోటీ

**గ్రామాల్లో పార్టీ బలోపేతానికి కృషి చేయాలి**

**ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజ సాహేబ్**




**నల్లబెల్లి ఆగస్టు 25( ప్రజా జ్యోతి ):** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కలిసి వచ్చే వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేయాలని అలాగే ప్రభుత్వ నిర్లక్ష్యంతో గ్రామాల్లో పేరుకుపోయిన స్థానిక సమస్యలపై పోరాటాలు నిర్వహించి ప్రభుత్వ యంత్రాంగానికి కనువిప్పు కలిగించాలని ఎంసిపిఐ(యు) నర్సంపేట డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజాసాహెబ్ పిలుపునిచ్చారు సోమవారం వరంగల్ జిల్లా నల్లబెల్లి ఎంసిపిఐ(యు) మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి కామ్రేడ్ దామ సాంబయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్ మాట్లాడుతూ స్థానిక సంస్థలకు సకాలంలో ఎన్నికలు నిర్వహించకపోవడం వల్ల సమస్యలు పెరిగిపోయి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక సంస్థలకు ప్రభుత్వం కనీస నిధులు కూడా విడుదల చేయడం లేదని దాంతో స్థానిక సంస్థలు నిర్వీర్యంగా మారిపోయాయని ఈ క్రమంలో గ్రామాల్లో పేరుకుపోయిన సమస్యలను గుర్తించి పరిష్కరించాలని కార్యకర్తలు ఆందోళన పోరాటాలు చేపట్టాలని పిలుపునిచ్చారు ఈ క్రమంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో వామపక్ష సామాజిక అభ్యుదయ శక్తులతో కలిసి పోటీ చేసేందుకు సమయత్త%శీ% కావాలని కోరారు సీజనల్ వ్యాధుల బారినపడి ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తక్షణమే ,అన్ని గ్రామాల్లో ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేయాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని ఎన్నికల హామీలన్నింటినీ అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా స్థానిక సమస్యలపై గ్రామాల్లో కార్యకర్తలు సర్వే నిర్వహించి స్థానిక అధికారులకు విన్నవించాలని పరిష్కార%శీ% కాకపోతే పోరాటాలకి శ్రీకారం చుట్టాలని అన్ని గ్రామాల్లో తక్షణమే పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యచరణ చేపట్టాలని పిలుపునిచ్చారు. సమావేశం ప్రారంభంలో సిపిఐ జాతీయ మాజీ ప్రధానకార్యదర్శి అమరజీవి కామ్రేడ్ సురవరం సుధాకర్ రెడ్డి మృతికి మౌనం పాటించి సంతాపం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల సహాయ కార్యదర్శి మార్తా నాగరాజు పార్టీ సీనియరు నాయకులు లుతిమార్ రెడ్డి మార్త సుధ. శ్రీకాంత్. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# సంపూర్ణత అభియాన్ లో మండలానికి సిల్వర్ మెడల్




**మహాముత్తారం,ఆగస్టు 25. ప్రజాజ్యోతి:** నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ (సంపూర్ణత అభియాన్) భాగంగా విద్య,వైద్యంన్యూట్రిశాన్ ,వ్యవసాయం , మౌలిక సదుపాయాలు,సామాజిక అభివృద్ధిలో భాగంగా మండలం సిల్వర్ మెడల్ సాధించడంతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మంగళవారం మండల అధికారులకు ప్రశంసా పత్రాలుతో పాటు మెడలను అందించారు. వారిలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు,డాక్టర్ సందీప్, డాక్టర్ దీప్తి,వ్యవసాయ అధికారి జి అనుష, అంగన్వాడి సూపర్వైజర్లు వీణ, నాగరాణి, ఏపిఎం మాధవి మండల విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి మరియు సంబంధిత శాఖల సిబ్బంది మరియు మండలంలోని ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు ఉన్నారు.సమిష్టి కృషితోనే ఇది సాధ్యమైందని ఎంపీడీఓ శ్రీనివాస్ రావు అన్నారు.

# గణేష్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

**-గార్ల బయ్యారం సీఐ రవి కుమార్. ఎస్సై తిరుపతి**



**బయ్యారం,ఆగస్టు 25. ప్రజా జ్యోతి:**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో జరిగే వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగాకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకొని ఆదర్శంగా ఉండాలని గార్ల బయ్యారం సీఐ రవి కుమార్, బయ్యారం ఎస్సై తిరుపతి అన్నారు. సోమవారం శాంతి కమిటీ సమావేశం స్థానిక పోలీస్ స్టేషన్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు. మండపం వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, శానిటేషన్ పనులు నిరంతరం కొనసాగాలని సూచించారు. కేబుల్ వైర్లు, విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని చెప్పారు. ఎస్ఐ తిరుపతి మాట్లాడుతూ గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, పేకాట ఆడటం,అసభ్యకర నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచే ప్రసంగాలు చేయడం, పాటలు పాడడటం నిషేధమన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైని ఎస్ఐ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మీనాక్షి నటరాజన్ కు స్వాగతం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి:ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):** తెలంగాణ పీసీసీ జనహిత పాదయాత్రకు హనుమకొండ జిల్లా కి విచ్చేసిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లకు పూల బొకే అందజేసి, శాలువాతో సత్కరించి స్వాగతం పలికిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, గుండు సుధారాణి , ఫ్లోర్ లీడర్ తోట వెంకన్న, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఇ వి శ్రీనివాస్ రావు, పీసీసీ సభ్యులు బత్తిని శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీలలో ప్రజాపాలన కుంటుపడింది

**-బిజెపి మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్.**

**బయ్యారం,,ఆగస్టు 25. ప్రజా జ్యోతి:** స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ ఆలస్యం కావడంతో గ్రామ పంచాయతీలలో పాలన కుంటుపడిందని,కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన గ్రామాలలో గాలికి వదిలేసింది అని బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ విమర్శించారు.సోమవారం బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎంపిడిఓ కార్యాలయం ఎదుట స్థానిక సమస్యలపై ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు చెయ్యడం లేదని,వీధిలైట్లు పెట్టలేని స్థితిలో ప్రభుత్వము ఉన్నదని,మండల వ్యాప్తంగా వీధి కుక్కలు, కోతులు బెడదా ఎక్కువగా ఉందని,సీజనల్ వ్యాధుల పట్ల స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని,వెంటనే ప్రభుత్వం స్థానిక సంస్థల నిర్వహించి,ప్రజా అవసరాలను, స్థానిక సమస్యలను తీర్చాలని డిమాండ్ చేశారు.లేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.అనంతరం సూపరింటెండెంట్ దైవాధీనంనకు డిమాండ్ లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ గోపి,విశవేశ్వరరావు,బానోత్ శ్రీను, రామారావు,చంద్రయ్య,క్రాంతి,ఉపేంద్ర,మహేష్‌కుమార్, వీరబాబు,ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.



## మట్టి గణపతి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలి

**మున్సిపల్ కమిషనర్ సుష్మ.**

**పరకాల, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):** గణపతి నవరాత్రులలో భాగంగా పట్టణ ప్రజలు నీటిలో కరిగిపోయే మట్టి గణపతి విగ్రహాలని ఏర్పాటు చేసుకొని పూజించాలని మున్సిపల్ కమిషనర్ కే సుష్మ అన్నారు. సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణ ప్రజలు ఎంతో భక్తిశ్రద్ధలతో నిర్వహించే నవరాత్రులలో భాగంగా పర్యావరణనికి హాని లేని విగ్రహాలను ఏర్పాటు చేసి ఘనంగా పూజించాలని పేర్కొన్నారు. పర్యావరణని రక్షించాల్సిన ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసే విగ్రహాలు పర్యావరణానికి హాని తలపెడతాయని వాటిని నిషేధించి పూర్తిగా నీటిలో కరిగిపోయే విగ్రహాలని తయారు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, మెప్మ ,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## పరకాల అభివృద్ధికి కృషి చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి

**కొయ్యడ శ్రీనివాస్.**

**పరకాల, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):** మన ఎమ్మెల్యే పరకాల పట్టణాన్ని వ్యాపార, వాణిజ్య, విద్యా వైద్య రంగాలలో ముందు ఉంచాలన్న ఏకైక లక్ష్యంతో ముందుకు సాగుతున్నాడని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం సమన్వయ కమిటీ సమావేశం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సోధా అనిత రామకృష్ణ, ఎండి రంజాన్ అలీ, చిన్నల గోనాథ్, మెరుగు శ్రీశైలం గౌడ్, సదానందం గౌడ్, మడికొండ సంపత్, ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి, పావుశెట్టి సునీల్, బుర్ర రాజమౌళి, దుబాసి వెంకటస్వామి, ఏకు రాజు, నల్లెల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



## వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదుట బిఆర్ఎస్ పార్టీ నాయకుల ధర్నా..

**-అందరి రైతులకు యూరియా అందించాలి**

**-బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్.**

**బయ్యారం, ఆగస్టు 25. ప్రజా జ్యోతి:** తెలంగాణ వ్యాప్తంగా రైతులు యూరియా దొరకక రోజుల తరబడి క్యూ లైన్లలో పగలు రాత్రులుతేడా లేకుండా ఎండలో,వానలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ బయ్యారం మండల అధ్యక్షుడు తాత గణేష్ అన్నారు.సోమవారం మండలంలోని రైతులందరికి యూరియా అందే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకివాలని మండల వ్యవసాయ అధికారి కార్యాలయం ముందు నాయకులు ధర్నా నిర్వహించారు.అనంతరం వ్యవసాయ శాఖ ఏఈఓ నాగరాజుకు పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో గంగుల సత్యనారాయణ,బానోతు లక్ష్మణ్ నాయక్,రేపాకుల వెంకన్న,జరుపల శ్రీను,వాంకుడు జగన్, కొండల్ నాయక్,ఇరుప రాజేష్ గుగులోత్ రామకోటి,పార్టీ మండల ముఖ్య నాయకులు,కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.




## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలి

**-చింతి రెడ్డి మధు సుధన్ రెడ్డి.**





**పరకాల, ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణ పాఠం చెప్పాలని, యువతను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని రానున్న ఎన్నికల్లో ఓడించాలన్నారు. చల్లా ధర్మన్న నాయకత్వంలో మండలంలోని అన్ని గ్రామాలను సంపూర్ణంగా అభివృద్ధి చేశామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత గ్రామాల్లో అభివృద్ధి శూన్యమన్నారు. మండలాభివృద్ధికి మన మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి తెచ్చిన నిధులను రద్దుచేసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారని, సంక్షేమ పథకాల పేరుతో కాంగ్రెస్ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ వసూళ్ల దందా చేస్తున్నారన్నారు. పోలీసులను, అధికారాన్ని అడ్డుపెట్టుకొని ప్రజలపై, మా పార్టీ కార్యకర్తలపై దాడుల చేస్తున్నారన్నీ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోని బిఆర్ఎస్ నాయకులు నేతాని శ్రీనివాస్ రెడ్డి, గుర్జపెల్లి ప్రకాష్ రావు, మాజీ జడ్పీటీసీ చిలువేరు మొగిలి, గుండె బోయిని నాగయ్య, గంట సమ్మిరెడ్డి, ఆముదాలపెల్లి అశోక్, కోరే రమేష్, శాతరాసి సనత్ కుమార్, ఎరుకొండ శ్రీనివాస్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక పోరులో బిఆర్ఎస్ విజయానికి కృషి చేయాలి

**ప్రజలు బిఆర్ఎస్ ను కోరుకుంటున్నారు**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ రెడ్డి**



**ఆత్మకూరు, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** స్థానిక పోరులో బిఆర్ఎస్ విజయానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ప్రజలు బిఆర్ఎస్ ను కోరుకుంటున్నారని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సంజీవ రెడ్డి తెలిపారు. పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆదేశానుసారం ఆత్మకూరు మండలంలోని మల్కపేట, కొత్తగట్టు గ్రామాల్లో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు జల్లెల్ల కొమురయ్య, కొత్తగట్టు గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి బత్తిని రామకృష్ణ అధ్యక్షతన, మండల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో మండల అధ్యక్షుడు లేతాకుల సంజీవరెడ్డి మాట్లాడుతూ.. గ్రామాల్లో బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన, సంక్షేమ పథకాలు,ధర్మారెడ్డి చేసిన పనులు మాత్రమే కనిపిస్తున్నాయి అన్నారు. గ్రామాల్లో కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, అధికారులు అధికార కాంగ్రెస్ పార్టీ కి తొత్తులుగా పనిచేస్తున్నారని, ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని, రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని అప్పుడు వడ్డీతో సహా చెల్లిస్తామని అన్నారు. ఈ సమావేశాల్లో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మాజీ మార్కెట్టు చైర్మన్లు బొళ్లబోయిన రవియాదవ్, కాంతాల కేశవరెడ్డి సర్పంచ్ ల ఫోరమ్ మాజీ మండల అధ్యక్షుడు సావురే రాజేశ్వరరావు, మండల యూత్ అధ్యక్షుడు బత్తిని వంశీగౌడ్ రెండు గ్రామాల మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను సందర్శించిన జిల్లా కలెక్టర్**





**హనుమకొండ జిల్లా ప్రతినిధి:ఆగస్టు 25,(ప్రజా జ్యోతి):** ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలలో గర్భిణీలు, బాలింతలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి వైద్యశాలను జిల్లా కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వస్తున్న ఓపి, ఐపీ సేవలు, డెలివరీ కేసుల గురించిన వివరాలను వైద్యాధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. లేబర్ రూమ్ ను పరిశీలించి ఎంతమంది వైద్యులు సిబ్బంది, షిఫ్టుల వారిగా విధులు నిర్వర్తిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ కేసులకు ఎలాంటి వైద్య సేవలు అందిస్తారని, డెలివరీ అయిన తర్వాత ఎన్ని రోజులకు డిశ్చార్జ్ చేస్తారని, సెక్షన్ ఆపరేషన్లు, హై రిస్క్ కేసుల ట్రీట్మెంట్ గురించి కలెక్టర్ ఆరా తీశారు. అదేవిధంగా ఎక్స్ రే యూనిట్ ను పరిశీలించారు. పలు వార్డులను సందర్శించి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి బాలింతలు, గర్భిణీలతో కలెక్టర్ మాట్లాడి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ మదన్ మోహన్ రావు, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఇతర వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కొండి మాధవరెడ్డి కి నివాళులు అర్పించిన బీజేపీ నాయకులు




**దామెర, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** కొండి మాధవరెడ్డి కి బీజేపీ నాయకులు నివాళులు అర్పించారు. దామెర మండలం కోగిల్వాయి గ్రామానికి చెందిన హనుమకొండ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కొండి జితేందర్ రెడ్డి గారి తండ్రి కొండి మాధవరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మరణించగా దశదినకర్మ లో పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను బీజేపీ నాయకులు సోమవారం పరామర్శించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి కట్ట సుధాకర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్, మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎడ్ల అశోక్ రెడ్డి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారయణ రావు, మండల అధ్యక్షులు వేల్పుల రాజ్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు జంగిలి నాగరాజు, గంకిడి బూచి రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## పీసీసీ అధ్యక్షులు మహేష్ గౌడ్ దిష్టి బొమ్మ దహనం




**భీమదేవరపల్లి ఆగస్టు 25( ప్రజా జ్యోతి):** బిజెపి మండల శాఖ అధ్యక్షులు శ్రీరామోజు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ దిష్టి బొమ్మ ను దహనం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ మహేష్ కుమార్ కు కేంద్రమంత్రి కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై అనుచిత వాక్యాలు చేయడం సబబు కాదన్నారు. పిచ్చి లేసి మాట్లాడుతున్నాడు. పీసీసీ అధ్యక్షులు పదవి వచ్చినట్లు. ఎమ్మెల్సీపదవి వచ్చినట్లు అనుకుంటున్నా మహేష్ గౌడ్ ఎంపీ గా దమ్ముంటే మీ కాంగ్రెస్ పార్టీ స్థానిక ఎలక్షన్ లల్లో గెలిచి చూపించాలి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా నాయకులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం లో 63 ఎంఎల్ఏ లు గా 8 మంది ఎంపీ లు గా గెలిచినప్పుడు దొంగ ఓట్ల తో గెలిచినట్టు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ తెలంగాణ రాష్ట్రం లో బీజేపీ నీ ఇంత బద్నామ్ చేస్తూ పబ్బం గడుపుతున్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్ కరీంనగర్ లో ప్రజలకు అందుబాటులో ఉంటారు. పార్లమెంట్ నియోజకవర్గం లో వేలకోట్లు రూపాయలతో అభివృద్ధి చేస్తుంటే కండ్లు కనపడుతలేదా అని మాట్లాడటం జరిగింది. ఎంపీ పదవులు అంటే నామినేట్ పదవులు వచ్చినట్లు కాదు అన్నారు. నామినేట్ పదవులు లాగ అనుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమం సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య. దుర్గసింగ్. అయిత సాయి. దొంగల రాణా. ములుగు సంపత్. కంకల సదానందం. సింగం రాజేందర్. కొక్కిస వైకుంఠం. సొప్పరి నవీన్. జక్కనపెల్లి శ్రీకాంత్. తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని సన్మానించిన మండల కాంగ్రెస్ నాయకులు




**భీమదేవరపల్లి ఆగస్టు 25 )(ప్రజా జ్యోతి):** ఇటీవల సాధారణ బదిలీల్లో భాగంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై రాజును మండల కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ ఘనంగా సన్మానించారు. సోమవారం ముల్కనూర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సై గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎం. రాజు ను ఎన్ ఎస్ యు ఐ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి మాడుగుల చింటూ సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజును శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చెస్ పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో 'డిస్నీల్యాండ్' విద్యార్థుల ప్రతిభ



**దామెర, ఆగస్టు 25 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో నిర్వహించిన చెస్ పోటీల్లో డిస్నీల్యాండ్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. హనుమకొండ లోని టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించిన యునైటెడ్ వరంగల్ జిల్లా 3వ ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్లో డిస్నీల్యాండ్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబర్చారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ చెస్ పోటీల్లో 2వ స్థానం, 3వ స్థానం గెలుపొంది పాఠశాలకు గొప్ప పేరును అందించారు. ఎన్ఐటీ టెక్నికల్ ప్రిన్సిపల్ ఎన్ సుధాకర్ విజేత లైన సిద్దంశెట్టి కిరణ్ (9వ తరగతి, ఉమ్మడి జిల్లా 2వ స్థానం), దండిగం భాను ప్రసన్న (8వ తరగతి, జిల్లా 3వ స్థానం)లకు ట్రోఫీలు, సర్టిఫికెట్లు అందజేసి అభినందించారు. పాఠశాల యాజమాన్యం దయ్యాల మల్లయ్య, దయ్యాల సదయ్య, బాలుగు లక్ష్మినివాసం, శోభారాణి, రాకేష్ మరియు దినేష్ లు విద్యార్థులందరినీ ప్రశంసిస్తూ వారి కోచ్ జీవన్ రాజ్ ను అభినందించారు.

## వర్ధన్నపేట మండలంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, మీనాక్షి నటరాజ్ గార్ల జనహిత పాదయాత్ర లో పాల్గొన్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి



**వర్ధన్నపేట ఆగస్టు 25(ప్రజా జ్యోతి):** వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు గారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనహిత పాదయాత్ర లో భాగంగా వర్ధన్నపేట మండలం ఇల్లంద మార్కెట్ యార్డ్ నుండి వర్ధన్నపేట టౌన్ అంబేద్కర్ సెంటర్ వరకు ఎఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజ్ మరియు పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జనహిత పాదయాత్ర %d% కార్నర్ మీటింగ్ లో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఇంచార్జిలు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , జూలూరు ధనలక్ష్మి , దుద్దిల శ్రీను బాబు , వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ , ఎంపి కడియం కావ్య, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి మరియు జిల్లా %d% నియోజకవర్గ స్థాయి ముఖ్యనాయకులు హాజరయ్యారు. కార్యక్రమంలో టిపిసిసి ఉపాధ్యక్షులు నమిండ్ల శ్రీనివాస్ , టెస్కాబ్ ఛైర్మన్ మార్నేని రవీందర్ రావు , వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కెఆర్ దిలీప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.